ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 22.08.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశంలో చక్కర డిమాండ్ తీర్చేందుకు అవసరమైన నిల్వలు ఉన్నాయని ప్రభుత్వం స్పష్టం చేసింది.

2. జార్ఖండ్ లో నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్న విద్యార్థులకు జార్ఖండ్ ముక్తి మోర్చా కార్యకర్తలకు మధ్య ఘర్షణలు జరగడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

3. భారత యుకే మధ్య రక్షణ సంబంధాలు బలోపేతం చేసేందుకు సంయుక్త విన్యాసాలు చేపట్టాలని రెండు దేశాలు నిర్ణయించాయి.

4. BWF బ్యాడ్మింటన్ వరల్డ్ ఛాంపియన్ పోటీలో మన దేశానికి చెందిన ట్రిసా జాలీ, గాయత్రి గోపిచంద్ ఈరోజు మహిళల డబుల్స్ లో సెమీ ఫైనల్ మ్యాచ్ ఆడతారు.

-------------------------

**GOVT-SUGAR PRICE**

దేశీయ డిమాండ్‌ను తీర్చడానికి దేశంలో తగినంత చక్కెర నిల్వలు అందుబాటులో ఉన్నాయని ప్రభుత్వం స్పష్టం చేసింది, ఉత్పత్తి అంచనా కంటే తక్కువగా ఉన్నప్పటికీ ఈ పరిస్థితి ఉందని స్పష్టం చేసింది, ఇటీవలి కాలంలో చక్కెర ధరలు పెరగడాన్ని దృష్టిలో ఉంచుకుని, వినియోగదారులకు తగినంత చక్కెర అందుబాటులో ఉండేలా చూసేందుకు ధరలను స్థిరంగా ఉంచడానికి ప్రభుత్వం వరుస చర్యలు తీసుకుంది. వినియోగదారుల వ్యవహారాలు, ఆహార ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నట్లు తెలిపింది. గత నెల 20వ తేదీన కిలో రూ. 48 ఉన్న చక్కెర ధరలు, గురువారం నాటికి కిలో

సుమారు రూ. 55కి పెరగడంతో ఇటీవలి వారాల్లో ధరలు పెరిగాయి. ఇటీవల చక్కెర ధరలు పెరగడానికి ఇథనాల్ ఉత్పత్తి కోసం చక్కెర మళ్లింపు కారణమని చెప్పడం సరైనది కాదని మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఇథనాల్ కోసం మళ్లించిన చక్కెర వాటా 2022-23లో సుమారు 12 శాతం నుండి 2025-26 నాటికి సుమారు తొమ్మిది శాతానికి తగ్గిందని తెలిపింది. ప్రస్తుత సీజన్‌లో చక్కెర ఉత్పత్తి సుమారు 306 లక్షల టన్నులు ఉంటుందని అంచనా వేసినట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

**--------------------------**

**MORN PM-ECONOMIC FORUM**

సంస్కరణలు తన ప్రభుత్వానికి ఎలాంటి బలవంతం కాదని, అవి ఒక నిబద్ధత, దృఢ విశ్వాసమని, అలాగే తమ విధానాలు ప్రజల అనుకూల, వృద్ధి అనుకూల అభివృద్ధి అనుకూలమైనవని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. నిన్న సాయంత్రం న్యూ డెల్లీలో జరిగిన ఎకనామిక్స్ టైమ్స్ వరల్డ్ లీడర్స్ ఫోరమ్‌ను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, తన ప్రభుత్వం సంస్కరణల కోసం ఒక స్పష్టమైన రోడ్‌మ్యాప్‌ను రూపొందించిందని, పాలనా స్థాయిలో సంస్కరణలపైనే ప్రధాన దృష్టి పెట్టామని చెప్పారు. దేశ భవిష్యత్తును పదిలం చేయడానికి భారత్ విధానపరమైన సంస్కరణలను చేపడుతోందని ఆయన తెలిపారు. తన ప్రభుత్వం కేవలం నిబంధనలను మార్చడం మాత్రమే కాకుండా వాటి వెనుక ఉన్న మొత్తం తత్వాన్నే మార్చుతోందని చెప్పారు. ప్రజలు కనీస అవసరాల కోసం కూడా ప్రభుత్వంపై ఆధారపడేలా వారిని కొరతలోనే ఉంచడమే గత పాలకుల విధానమని ఆయన ఆరోపించారు. గత ప్రభుత్వాల హయాంలో లైసెన్స్ రాజ్ నిరుద్యోగానికి దోహదపడిందని, అయితే తన ప్రభుత్వపు ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ మోడల్ కొత్త అవకాశాలను సృష్టిస్తోందని మోదీ పేర్కొన్నారు.

**S/B – PM MODI**

**NSD**

**--------------------------**

**JHARKHAND-CLASHES**

జార్ఖండ్‌లో JPSC-JSSC నియామక పరీక్షల అక్రమాల వివాదం తీవ్రరూపం దాల్చింది. నిన్న సాయంత్రం రాంచీ, గిరిడీ, హజారీబాగ్ ప్రాంతాల్లో విద్యార్థి నిరసనకారులకు, జార్ఖండ్ ముక్తి మోర్చా (JMM) మద్దతుదారులకు మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. రాంచీలో ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌కు వ్యతిరేకంగా విద్యార్థులు ఆల్బర్ట్ ఎక్కా చౌక్ వైపు ప్రదర్శనగా వెళ్తున్న సమయంలో తోపులాట జరిగింది. జార్ఖండ్ ముక్తి మోర్చా మద్దతుదారులు, పోలీసులు తమపై చేయిచేసుకున్నారని విద్యార్థి నాయకులు ఆరోపించగా, కొందరు నిరసనకారులు కేటాయించిన మార్గాన్ని ఉల్లంఘించి అలజడి సృష్టించారని పోలీసులు ఆరోపించారు. గతంలో హేమంత్ సోరెన్ ప్రభుత్వం రద్దు చేసిన పలు నియామక పరీక్షల అపాయింట్‌మెంట్ల రద్దు నోటిఫికేషన్లపై జార్ఖండ్ హైకోర్టు స్టే విధించడంతో, విద్యార్థి వర్గాలు తమ సమ్మెను విరమించుకున్నాయి. అయితే, ఈ పరిణామాల అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగార్థులను మోసం చేసిందని నిరసనకారులు ఆరోపించారు. మరోవైపు, విద్యార్థి నాయకుడు దేవేంద్ర మహతో నేతృత్వంలోని 'JPSC-JSSC అభ్యర్థి న్యాయ్ మంచ్' ఈ నెల 24వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా 'నియామక వ్యవస్థ సంస్కరణ యాత్ర'ను ప్రారంభించనున్నట్లు ప్రకటించింది. ఈ యాత్ర సెమ్రా నుండి ప్రారంభమై జార్ఖండ్‌లోని అన్ని 24 జిల్లాల్లో సాగనుంది. హైకోర్టు ముందు పలు నియామక పరీక్షల రద్దు ఉత్తర్వులను, అలాగే సిఐడి (CID) విచారణను సమర్థవంతంగా వాదించడంలో ప్రభుత్వం విఫలమైందని విద్యార్థి నాయకుడు దేవేంద్ర నాథ్ మహతో ఆరోపించారు.

**NSD**

--------------------------

**INDIA UK-DEFENCE TIES**

భారత్, యునైటెడ్ కింగ్‌డమ్ దేశాలు దిల్లీలో కీలక చర్చలు జరిపిన నేపథ్యంలో, ఉమ్మడి విన్యాసాలు, శిక్షణ సామర్థ్య పెంపుదల ద్వారా ఇరు దేశాల సాయుధ బలగాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను విస్తరించుకోవడానికి అంగీకరించాయి. జాతీయ రాజధానిలో జరిగిన 25వ భారత్-యుకె డిఫెన్స్ కన్సల్టేటివ్ గ్రూప్ (DCG) సమావేశానికి రక్షణ కార్యదర్శి రాజేష్

కుమార్ సింగ్, యుకె రక్షణ శాఖ పర్మనెంట్ అండర్ సెక్రటరీ జెరెమీ పోక్లింగ్టన్ సంయుక్త అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో భారత్-యుకె విజన్ 2035 మరియు పదేళ్ల రక్షణ పారిశ్రామిక రోడ్‌మ్యాప్ ద్వారా పరిశోధన, అభివృద్ధికి (R&D) ప్రాధాన్యతనిస్తూ, రక్షణ పారిశ్రామిక సహకారాన్ని ఇరు దేశాలు సమీక్షించాయి. ఇండో-పసిఫిక్ ఓషన్స్ ఇనిషియేటివ్ కింద రీజినల్ మేరిటైమ్ సెక్యూరిటీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుతో సహా, ఇండో-పసిఫిక్ ప్రాంతంలో బలమైన సముద్ర భద్రతా సహకారాన్ని ఇరు పక్షాలు గుర్తించినట్లు రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

**-------------------------**

**EPFO-EEC CAMPAIGN**

భారతదేశంలో ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (EPFO) ఈపీఎఫ్ పరిధిలోకి రాని కార్మికులకు సామాజిక భద్రత కల్పించేందుకు 'ఎంప్లాయీస్ ఎన్‌రోల్‌మెంట్ క్యాంపెయిన్, 2026' (EEC 2026)ను సద్వినియోగం చేసుకోవాలని EPFO యజమానులను కోరింది. యజమానులు స్వచ్ఛందంగా నిబంధనలు పాటించేలా ప్రోత్సహించడం, అర్హులైన కార్మికులకు ప్రావిడెంట్ ఫండ్, పెన్షన్ బీమా ప్రయోజనాలను అందించడమే ఈ ప్రచార ముఖ్య ఉద్దేశం. కార్మిక ఉపాధి మంత్రిత్వ శాఖ తెలిపిన వివరాల ప్రకారం, ఈ EEC 2026 ప్రచారం ఈ ఏడాది అక్టోబర్ 31 వరకు అందుబాటులో ఉంటుంది. ఈ క్యాంపెయిన్ కింద, గతంలో ఈపీఎఫ్ కవరేజ్ నుంచి ఎంపికకాని, ప్రస్తుతం జీవించి ఉన్న డిక్లరేషన్ తేదీ నాటికి అదే సంస్థలో ఉద్యోగంలో కొనసాగుతున్న అర్హులైన ఉద్యోగులను యజమానులు గుర్తించి నమోదు చేసుకోవచ్చు.

**NSD**

**-------------------------**

**KERALAM-BOAT RACE**

కేరళలోని అలప్పుళలో ఉన్న పున్నమడ కాయ్సల్‌లో ఈరోజు 72వ నెహ్రూ ట్రోఫీ బోట్ రేస్ జరగనుంది. ప్రతిష్టాత్మకంగా జరిగే ఈ వార్షిక వేడుకలో సాంప్రదాయ పాము పడవలు (స్నేక్

బోట్స్) మధ్య హోరాహోరీ పోటీ జరగనుంది. అలప్పుళలోని పున్నమడ కాయ్స్‌లో నేడు జరిగే నెహ్రూ ట్రోఫీ బోట్ రేస్‌లో 22 చుండన్ వల్లామ్‌లు అనగా సాంప్రదాయ పాము పడవలతో సహా మొత్తం 71 పడవలు పోటీ పడనున్నాయి. దేశ విదేశాల నుంచి వచ్చే సందర్శకులను ఆకర్షిస్తున్న కేరళ ప్రధాన క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలలో నెహ్రూ ట్రోఫీ ఒకటి. విదేశీ పర్యాటకులతో పాటు బోట్ రేస్ ప్రియులు ఈ వేడుక కోసం ఇప్పటికే అలప్పుజ చేరుకున్నారు. అలప్పుజ జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలకు నేడు స్థానిక సెలవు దినంగా ప్రకటించారు. పడవలు, తెడ్డు వేసేవారు మరియు మద్దతుదారులు అందరూ సిద్ధంగా ఉండటంతో, కేరళ యొక్క ప్రసిద్ధ జలసంధి పండుగ యొక్క మరొక అద్భుతమైన ఎడిషన్ కోసం అలప్పుజ ముస్తాబవుతోంది.

**NSD**

-------------------------

**IMD WEATHER**

ఈరోజు తూర్పు మధ్యప్రదేశ్‌లో భారీ నుండి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ సూచించింది. అస్సాం, సిక్కిం, మేఘాలయ, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపురలతో సహా దేశంలోని పలు ఈశాన్య ప్రాంతాలలో రేపటి వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందనీ తెలిపింది. వాతావరణ శాఖ అంచనా ప్రకారం, ఢిల్లీ, పంజాబ్, హర్యానా, చండీగఢ్, బీహార్, ఛత్తీస్‌గఢ్, తూర్పు ఉత్తరప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, లడఖ్, ఒడిశా, సబ్-హిమాలయన్ పశ్చిమ బెంగాల్, ఉత్తరాఖండ్, పశ్చిమ మధ్యప్రదేశ్‌లలో కూడా ఇటువంటి వాతావరణ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉంది. ఆంధ్రప్రదేశ్, ఉత్తర కర్ణాటకలోనీ కొన్ని చోట్ల , తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్ ప్రాంతాలలో ఈరోజు మెరుపులు, ఈదురుగాలులతో కూడిన ఉరుములతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది.

**NSD**

-------------------------

**INDIA - NEPAL**

సరిహద్దు నిర్వహణ, భద్రతపై సహకారాన్ని బలోపేతం చేయటానికి భారత్, నేపాల్ ద్వైపాక్షిక సహకారం మొత్తం పరిధిని సమీక్షించి, తమ నిబద్ధతను పునరుద్ఘాటించాయి. నిన్న డెహ్రాడూన్‌లో ముగిసిన ఇండియా-నేపాల్ జాయింట్ వర్కింగ్ గ్రూప్ 14వ సమావేశంలో ఈ చర్చ జరిగింది. హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖలోని జాయింట్ సెక్రటరీ పౌసుమి బసు భారత ప్రతినిధి బృందానికి నాయకత్వం వహించగా, నేపాల్ తరఫున హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ ఆనంద్ కాఫ్లే నాయకత్వం వహించారు.

----------------------------------

**BWF BADMINTON**

బాడ్మింటన్ వరల్డ్ ఫెడరేషన్ (BWF) ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో, భారతదేశానికి చెందిన ఉమెన్స్ డబుల్స్ జోడీ త్రిసా జాలీ , గాయత్రి గోపీచంద్ ఈరోజు న్యూ ఢిల్లీలోని ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలో జరగనున్న సెమీఫైనల్స్‌లో చైనాకు చెందిన టాప్ సీడ్స్ లూ షెంగ్ షు , టాన్ నింగ్‌లతో తలపడనున్నారు.

**NSD**

--------------------------

**GOVT-SUGAR PRICE**

The Government has assured that adequate sugar stocks are available in the country to meet domestic demand, despite lower-than-estimated production. In view of the recent price rise in sugar, the government has taken a series of measures to ensure sufficient sugar availability and maintain stable prices for consumers. The Ministry of Consumer Affairs, Food and Public Distribution said that it is closely monitoring the situation. Sugar prices have risen in recent weeks, increasing from 48 rupees per kilogram on the 20th of last month to around 55 rupees per kilogram on Thursday.

The Ministry said that attributing the recent increase in sugar prices to diversion of sugar for ethanol production is not correct. It said, the share of sugar diverted for ethanol has declined from around 12 per cent in 2022-23 to around nine per cent in 2025-26. The Ministry highlighted that nearly three-fourths of the ethanol produced in the country now comes from grains, particularly maize. The present increase in sugar prices is due

to a combination of factors, including lower-than-expected domestic production, increased demand ahead of the festive season, weather-related damage to the sugarcane crop, tightening global sugar supplies and speculation and hoarding by some sections of the industry. The Ministry informed that the sugar production during the current season is expected to be around 306 lakh tonnes, compared to the initial estimate of around 343 lakh tonnes by sugarcane-growing States. The Government has observed that speculation and hoarding by some sugar mills and traders have also contributed to the recent price increase. A stock limit of 400 tonnes has been imposed on sugar dealers across the country from 1st of August to 30th November this year. Besides, bulk consumers will not be permitted to hold sugar stocks exceeding 15 days of consumption from 1st September. States and sugar mills have been advised to begin crushing from 15th of October. This is expected to raise October sugar production from the usual 3-4 Lakh Metric Tonnes to more than 10 Lakh Metric Tonnes, further improving availability during the festive season.

**PM-ECONOMIC FORUM**

Prime Minister Narendra Modi has said that reforms are not a compulsion but a commitment and conviction for his government, and that its policies are pro-people, pro-growth and pro-development.

Addressing the Economic Times World Leaders Forum in New Delhi last evening, Mr Modi said his government has created a clear roadmap for reforms, with the primary focus being on reforms at the governance level. He said India is undertaking next-generation reforms at the policy level to secure the country's future.

**(S/B PM-REFORM)**

The Prime Minister pointed out that his government is not merely changing regulations but is changing the entire philosophy behind them. He said that earlier, the approach to regulations was "Prohibited unless Permitted". He said the government is transforming this approach and moving towards "Permitted unless Prohibited". He said India has moved

away from the “Production Linked Punishment” model followed by earlier governments to the Production Linked Incentive (PLI) model. He alleged that it was the policy of earlier regimes to keep people in scarcity so that they would have to depend on the government even for basic needs. Mr Modi said the licence raj under earlier governments contributed to unemployment, while his government’s Production Linked Incentive model is creating new opportunities.

**SANJIO DP-I 22.08.2026**

**EPFO-EEC CAMPAIGN**

The Employees’ Provident Fund Organisation (EPFO) has urged establishments to utilize the Employees’ Enrolment Campaign, 2026 (EEC 2026) to ensure social security for employees outside EPF coverage. The campaign is aimed at facilitating voluntary compliance by employers and extending the benefits of provident fund, pension and insurance to eligible workers. The Ministry of Labour and Employment said that EEC 2026 will remain open till 31st of October this year. Under the campaign, eligible employers can declare and enroll employees who were left out of EPF coverage during the prescribed period and are alive and continuing in employment with the establishment on the date of declaration. The Ministry said that employers are required to complete the enrolment and remittance process through the prescribed online mechanism. The Campaign is intended to benefit establishments and workers by providing a structured mechanism for bringing eligible employees within the statutory social security framework.

**<><> SAUMYA/SAKLEN/1148**

**SWATI MP-I 22.08.2026**

**INDIA-NEPAL (WITH VC)**

India and Nepal have reviewed the entire spectrum of bilateral cooperation and reaffirmed their commitment to strengthening cooperation on border management and security. The discussion came up during the 14th meeting of the India-Nepal Joint Working Group, which concluded in

Dehradun yesterday. Joint Secretary (BM-I) in the Ministry of Home Affairs, Pausumi Basu, led the Indian delegation at the two-day meeting, while the Nepalese side was led by Joint Secretary in the Ministry of Home Affairs, Ananda Kafle. More from our correspondent:

**VC: ISHANI (IN GNR MAIL)**

***Discussions covered measures to address trans-border crime and criminal activities, and strengthening and effective utilisation of border infrastructure, particularly Integrated Check Posts, roads and railway networks. The two sides also discussed the removal of encroachments and maintenance of boundary pillars. They exchanged views on strengthening institutional coordination and capacity building across various sectors and agreed to sustain engagement in these areas. Both sides also agreed that the next meeting of the Joint Working Group will be held in Nepal at a mutually convenient date. Ishani Yadav, Akashvani News, Delhi.***

**<><>ANKIT/ISHANI/0722 HRS**

**SWATI::AARTI MP-I**
**22.08.2026**

**JHARKHAND-CLASHES**

In Jharkhand, the issue of irregularities in JPSC-JSSC recruitment examinations has escalated with clashes reported between student protesters and Jharkhand Mukti Morcha supporters last evening in Ranchi, Giridih and Hazaribagh.

In Ranchi, scuffle broke out as students marched towards Albert Ekka Chowk to protest against Chief Minister Hemant Soren. Student leaders alleged that Jharkhand Mukti Morcha (JMM) supporters and police manhandled protesters, while police accused some protesters of violating the designated route and creating disturbances.

They have accused the state government of deceiving job aspirants after the Jharkhand High Court stayed notifications cancelling appointments linked to several recruitment examinations, which had earlier been cancelled by the Hemant Soren government, prompting the student faction to call off their strikes.

Meanwhile, the JPSC-JSSC Abhyarthi Nyay Manch, led by student leader Devendra Mahto, announced a statewide 'Recruitment System Reform Yatra' from 24th of this month. The yatra will begin from Nemra

and cover all 24 districts of Jharkhand.

Student leader Devendra Nath Mahato alleged that the government has failed to effectively defend its cancellation orders of multiple recruitment tests and the CID investigation before the High Court.

The forum has warned of a march to the Chief Minister's residence and an indefinite road blockade if the government fails to strongly present its case during the High Court hearing on 15th of September. <><><>

**MAHVISH RAHMAN/RANCHI/MAIL/0816**

**SWATI MP-I 22.08.2026**

**INDIA UK-DEFENCE TIES**

India and the UK have agreed to expand bilateral exchanges between the armed forces of the two countries through joint exercises, training and capacity building, as both sides held a key dialogue in Delhi.

Defence Secretary Rajesh Kumar Singh co-chaired the 25th India–UK Defence Consultative Group (DCG) meeting with Permanent Under Secretary for Defence of UK, Jeremy Pocklington, in the National Capital. During the meeting, both the countries reviewed the ongoing defence industrial cooperation with emphasis on Research and Development through the India-UK vision 2035 and the Ten year Defence Industrial Roadmap. Ministry of Defence said, both sides acknowledged the robust maritime security collaboration in the Indo-Pacific, including establishment of the Regional Maritime Security Centre of Excellence under the Indo-Pacific Oceans Initiative.

The secretaries also exchanged views on issues of regional peace and security and reaffirmed their commitment to mutual security and strategic autonomy. Both sides reiterated that the India-UK Strategic Partnership is based on shared values of peace, stability, freedom, and mutual respect. <><><>

**CB/PRIYA/ANAND/0551 HRS**

**SWATI MP-I 22.08.2026**

**IMD-WEATHER**

The India Meteorological Department (IMD) has forecast heavy to very heavy rainfall over East Madhya Pradesh today. Heavy rainfall

conditions are also expected to prevail over the northeastern parts of the country, including Assam, Sikkim, Meghalaya, Nagaland, Manipur, Mizoram and Tripura, till tomorrow.

According to the IMD, similar weather conditions are expected to prevail over Delhi, Punjab, Haryana, Chandigarh, Bihar, Chhattisgarh, East Uttar Pradesh, Himachal Pradesh, Jammu and Kashmir, Ladakh, Odisha, Sub-Himalayan West Bengal, Uttarakhand and West Madhya Pradesh tomorrow. The Met Department has also forecast thunderstorms accompanied by lightning and gusty winds over Andhra Pradesh, North Interior Karnataka, Tamil Nadu, Puducherry and Karaikal today.

Meanwhile, parts of Delhi-NCR received rainfall this morning. The IMD has forecast generally cloudy skies with spells of light to very light rainfall over national capital today.

**<><>ISHANI/0723 HRS**

**SWATI::AARTI MP-I**

**22.08.2026**

**KERALAM-BOAT RACE**

In Kerala, the 72nd Nehru Trophy Boat Race will be held today at Punnamada Lake in Alappuzha. The prestigious annual event will witness fierce competition among traditional snake boats. More from our Thiruvananthapuram Correspondent.

**V/C-SMITHY**

***A total of 71 boats, including 22 Chundan Vallams, or traditional snake boats, will compete in today's Nehru Trophy Boat Race at Punnamada Lake in Alappuzha.***

***The Nehru Trophy is one of Keralam's major sporting and cultural events, attracting visitors from across the country and abroad. Boatrace enthusiasts, including foreign tourists, have already arrived in Alappuzha for the event.***

***A local holiday has been declared today for government offices and educational institutions in Alappuzha district.***

***With the boats, oarsmen and supporters all set, Alappuzha is gearing up for another spectacular edition of Kerala's iconic water festival. Smithy M Palluruthy Akashvani News. Thiruvananthapuram."***

**SMITHY M PALLURUTHY, THIRUVANANTHAPURAM, MAIL, 0612 HRS**

## BWF Badminton

In the BWF Badminton World Championships, the Indian Women's Doubles pair of Treesa Jolly and Gayatri Gopichand will take on top seeds Liu Sheng Shu and Tan Ning of China in the semifinals at the Indira Gandhi Indoor Stadium in New Delhi today.

The Indian duo stormed into the semifinals yesterday, defeating fourth seeds Jia Yi Fan and Zhang Shu Xian of China 16-21, 21-15, 21-13. With this victory, Treesa and Gayatri have assured India of a coveted medal at the prestigious championship.